# నవభూమి

## నల్లగొండ

అనుబంధం



13 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే

# ఉద్యమం ఉధృతం



**నల్లగొండ –నవభూమి:** పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచాలని, లేకుంటే ఉద్యమ ఉధృతం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. బీపీ మండల్ 106 జయంతిని పురస్కరించుకొని బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదురుగా బీపీ మండల్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు. ఆ మేరకు హామీని నిలబెట్టుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు అక్టోబరు నెలాఖరు వరకు జరుపుతామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వం ముందుగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో కులగణన చేసి, రిజర్వేషన్లు పెంచాలన్నారు. అందుకోసం మూడు నెలలుగా ఉద్యమాలు చేస్తున్నాం, అయినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇక రాహుల్‌గాంధీ అయినా స్పందించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలుపుతారా లేదా ప్రకటన చేయాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అందుకు విరుద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీ నేతలు జెండాలు మోసుకుంటు, జిందాబాద్‌లు, బానిసలుగా మారారని, ఇకనైనా ఆ బతుకులకు స్వస్తి చెప్పి ప్రభుత్వంపై ఒత్తిడి కోసం చేసే పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ సవరణ చేయాలి సుప్రీంకోర్టు ప్రకారం తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదన్నారు. ఇప్పటికే అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు పెట్టి 50శాతం సీలింగ్‌పై పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేసిందన్నారు. ఆ అగ్రకులాలకు రిజర్వేషన్లను పెంచడానికి మూడు రోజుల్లో లోక్‌సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు కానీ 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా ఇదేం న్యాయమని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ పార్టీ తన హామీని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజారాంయాదవ్, సంఘం జిల్లా అధ్యక్షుడు దూకుడుకు లక్ష్మీ నారాయణ, నీల వెంకటేశం, పిల్లి రామరాజు, వంగూరి నారాయణయాదవ్, ప్రసన్న, శిరందాసు రామదాసు, సత్తయ్య, సర్పాల వెంకన్న, అల్లి వేణు, మామిడి పద్మ, సింగం లక్ష్మీ, కొండూరు సత్యనారాయణ, గోవార్ధన, గద్దె నాగరాజు, సతీష్ యాదవ్, వల్లేకీర్తి శ్రీనివాస్, మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

### సీతారాం ఏచూరికి

# జోహార్లర్పించిన నేతలు



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 12:**–సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల మిర్యాలగూడ మాజి ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సంతాపం తెలిపారు. హైదరాబాద్ సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు గురువారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్ మాట్లాడుతూ బాల్యం దశ నుండే కమ్యూనిస్టు భావజాలంతో ముందుకు సాగారన్నారు జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమంలో పాలుపంచుకున్నారని చెప్పారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యుడుగా ఉండి పేద ప్రజల సమస్యలపై పార్లమెంట్లో గలమెత్తిన నాయకుడన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించిన కరుడుగట్టిన కమ్యూనిస్టు నాయకుడు ఏచూరి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, శశిధర్రెడ్డి, తిరుపతి రా%శీ%మ్మూర్తి, ఎండి అంజద్, ఆయూబ్, గాదె పద్మ, గోవర్ధనా, కోడిరెక్క మల్లయ్య, పల్లా బిక్షం, నాగేందర్, అరుణ, మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, ఆకారపు రాములు, వజీర్, బాషా పాల్గొన్నారు.




# అలుపెరుగక..
# అమ్మ ఆశయ సాధనలో



# ముమ్మరంగా పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అంకం పాండు ప్యానెల్ సభ్యులు





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 12** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా కార్యక్రమాన్ని అభ్యర్థులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష స్థానంలో పోటీలో ఉన్న అంకం పాండు తన ప్యానల్ సభ్యులతో కలిసి మహమ్మాయి కాలనీ, బీసీ కాలనీ, ప్రకాష్ నగర్ కాలనీలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల ఇంట్లోకి వెళ్లి తనకు తన ప్యానల్ సభ్యులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పదవి ఉన్నా లేకున్నా పదేళ్లుగా కార్మికుల సమస్యల తీర్చడంలో ముందున్నానని ఈ ఒక్కసారి అవకాశం ఇస్తే కార్మికుల పక్షాన నిలబడి సమస్యల కోసం కృషి చేస్తానని తెలిపారు. వీరితోపాటు డైరెక్టర్లలో బరిలో ఉన్న భోగ నరసింహ ,చిక్క బిక్షపతి, కలకుంట్ల రమేష్ ,అమృతం బాలరాజు, రుద్ర సూర్యప్రకాష్, నీలమ్మ, గుర్రం హేమలత, ఉన్నారు.

# సీతారామ్ ఏచూరి మృతి బాధాకరం: యాకుబ్



**గరిడేపల్లి నవభూమి** సిపిఎం పార్టీ సీనియర్ అల్ఇండియా ప్రధానకార్యదర్శి సీతారామ్ ఏచురి మృతి బాధాకరం అని సిపిఎం పార్టీ మండల నాయకులు యస్ కె యాకుబ్ అన్నారు గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లడుతూ గత కొద్ది అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందరని సిపిఎం పార్టీ గరిడేపల్లి మండల కమిటీ తీవ్ర సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు ఏచూరి గారు ఉన్నత చదువులు చదివి ఉన్నతమైన మార్గాన్ని ఎంచుకొని ప్రజల శ్రేయస్సు తన జీవితమని తుది శ్వాస వరకు పోరాటం చేశారని ఇటు పార్లమెంటులో బయట ప్రజా సమస్యల ఎజెండాగతీసుకొని పని చేసే వారు అని అన్నారు సీతారాం ఏచూరి గారు ఇక లేదు అనే వార్త జిర్ణించుకోలేక పోతున్నామని అన్నారు ఆయన ఆశయాలు ఎప్పటికి ప్రజల మధ్యలో ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమల్ల రామస్వామి తుమ్మల సైదయ్య ఏ నెల సోమయ్య అర్జున్ అంబటి బిక్షం పఠాన్ మైబల్లి మీసాల మట్టయ్య దోసపాటి భిక్షం దోసపాటి సుధాకర్ బొల్లపల్లి శ్రీనివాస్ నందిపాటి మట్టయ్య బి వెంకయ్య హేమ గాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆలోచన ఆధ్యాత్మికం..

# పెరిగిన అనుబంధం



**చిట్యాల, -నవభూమి:** ఆధ్యాత్మికపరమైన ఆలోచన ఆ మహిళామణుల మధ్య అనుబంధాన్ని పెంచింది. పట్టణ వాతావరణంలో మనుషుల మధ్య అనుబంధాలు కరవు అనే అభిప్రాయాన్ని తోసిపుచ్చుతూ వారు ఒకరికి ఒకరు కష్ట,సుఖాలను పంచుకుంటూ, నైతికంగా మద్దతుగా నిలుస్తూ తమ బంధాలను మరింత దృఢపరచుకుంటున్నారు. చిట్యాల పట్టణానికి చెందిన సుమారు 40 మంది మహిళలు ఒక బృందంగా ఏర్పడి ప్రతి నెల రాష్ట్రంలోని ఏదో ఒక ఆలయానికి వెళ్లి వస్తున్నారు. నల్గొండ, నకిరేకల్‌కు చెందిన పలువురు మహిళలు ఇలా బృందాలుగా ఏర్పడి చేపడుతున్న కార్యక్రమాలు ఇచ్చిన స్ఫూర్తితో చిట్యాలలో ఇమ్మడి చంద్రకళ, బెలిదె సుచరిత తమ స్నేహితులు, పరిచయస్థులైన మహిళలతో సంప్రదించి ఇలాంటి బృంద కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత 'ఒడి బియ్యం' పేరుతో ఈ ఏడాది ఏప్రిల్‌లో 20 మందితో వాట్సాప్ గ్రూపును ఏర్పాటుచేసుకున్నారు. నెలకు ఒకసారి ఏదో ఒక అమ్మవారి ఆలయానికి వెళ్లి, అక్కడ అమ్మవారికి ఒడిబియ్యం పోసి రావాలని సంకల్పించుకున్నారు. బృందయాత్రలపై వారి మనోగతం ఇలా..ఆప్యాయతలు పెరుగుతాయి : ఇమ్మడి చంద్రకళ బృందంగా బయటి ప్రాంతాలకు వెళ్లడం వల్ల ఒకరి గురించి ఒకరికి తెలిసి, అనురాగాలు, ఆప్యాయతలు పెరుగుతాయి. అల్పాహారం, భోజనాలు పంచుకోవడం మూలంగా ప్రేమ, సంతృప్తి కలుగుతాయి. ముఖ్యంగా మా ఇంటి నుంచి బియ్యం తీసుకెళ్లి అమ్మవారికి ఒడిబియ్యం పోశామనే ఆత్మసంతృప్తి కలుగుతుంది. భక్తితో కూడిన చైతన్యం : బెలిదె సుచరిత దైనందిన జీవితంలో ఎవరి బిజీలో వారు ఉండి స్థానికంగా ఉండే ఆలయాలకు కూడా వెళ్లే సమయం దొరక్కపోవచ్చు. ఇలా బృందంగా ఏర్పడి సమయం వెసులుబాటుచేసుకుని చేసే ఆలయాల సందర్శనతో భక్తితో కూడిన చైతన్యం కలుగుతుంది. ఐక్యత కూడా ఏర్పడి పరస్పరం సంబంధాలు దృఢమవుతాయి. ప్రయాణ సమయంలో పిల్లల పెంపకం, చదువుల గురించి చర్చించుకునే వీలు కలుగుతుంది. స్నేహబంధం ఏర్పడుతుంది : పందిరి అరుణ ఎవరికి వారు ఉంటే ఏముంటుంది..? ఇతరులను పలకరిస్తేనే ఒకరిగురించి ఒకరికి తెలిసి, స్నేహబంధాలు పెరుగుతాయి. వయసు, సామాజికహోదా, ఆర్థికస్థితిగతులను పక్కనపెట్టి సరదాగా స్నేహితులతో కలిసి జరిపే ఇలాంటి యాత్రల వల్ల ఆధ్యాత్మిక ఆనందంతోపాటు స్నేహితులతో కలిసి స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతాం. ఎక్కువ సంతోషంగా గడపగలుగుతాం. సత్సంబంధాలు అవసరం : వనమా హైమ అరుంధతి ఏ ఆపదవచ్చినా ఒకరికి ఒకరు మద్దతుగా నిలవడానికి సత్సంబంధాలు అవసరం. ఇలాంటి బృందయాత్రలు అలాంటి బంధాలను బలోపేతం చేస్తాయి. ఎవరికి వారు ఒంటరి అనే భావన నుంచి మనం అంతా ఒక్కటే అనే భావన ఏర్పడుతుంది. పదిమందిలోకి వెళ్లినప్పుడు మొహమాటపడడం వంటివి దూరం అవుతాయి. ఆధ్యాత్మిక యాత్రలతో ఐక్యత, క్రమశిక్షణ అలవడతాయి. ప్రతిసారి ఇద్దరు..ప్రతి నెల చేపట్టిన బృందయాత్ర సందర్భంగా అమ్మవారికి వడిబియ్యం కోసం ఇద్దరు సభ్యుల ఇళ్ల నుంచి 5 కిలోల చొప్పున బియ్యం సేకరిస్తారు. ఇందులో కూడా ప్రతి సభ్యురాలి భాగస్వామ్యం ఉందనే తృప్తి కలిగేలా ప్రతిసభ్యురాలి నుంచి రూ. 250 సేకరిస్తారు. ప్రతినెల ఇద్దరు సభ్యులను పేర్లజాబితాతో డ్రా వేసి ఎంపిక చేస్తారు. బియ్యంతోపాటు అవసరమైన చీరలు, ఇతరత్రా వస్తువులను కూడా తీసుకెళ్తారు. ఉమ్మడిగా ఒక మినీ బస్సు అద్దెకు తీసుకుని ఉదయం బయలుదేరి అమ్మవారి దర్శనం, వడిబియ్యం పోయడం వంటి కార్యక్రమం ముగించుకుని సాయంత్రానికి ఇళ్లకు చేరుకుంటారు. శారీరకంగా, ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఒకనెలలో దూర ప్రాంతం, మరోనెలలో దగ్గరి ప్రాంతంలోని ఆలయాలకు వెళ్లేలా ప్రణాళిక చేసుకుంటున్నారు. చిట్యాలలోని కనకదుర్గ ఆలయంతోపాటు నకిరేకల్‌లోని లక్ష్మీదేవి, హైదరాబాద్‌లోని అష్టలక్ష్మి వారాహిదేవి, వరంగల్‌లోని భద్రకాళి తదితర ఆరు ఆలయాలకు వెళ్లి వచ్చారు.

# డైరెక్టర్ల స్థానాలు దక్కేదెవరికో

**భువనగిరి -నవభూమి:** నల్గొండ- రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ల ఎన్నిక ఈ నెల 13న జరగనుంది. ఖాళీగా ఉన్న ఆరు స్థానాలకు పోటీ తీవ్రంగా ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నాలుగు, రంగారెడ్డి జిల్లా నుంచి రెండు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జిల్లా నుంచి ఒగ్గు భిక్షపతి, కల్లెపల్లి శ్రీశైలం, గుడపాటి మధుసూదన్‌రెడ్డి, డి.సోమిరెడ్డి, పుష్పాల నర్సింహులు, బత్తుల నరేందర్‌రెడ్డి, ఎస్.భాస్కర్, ఎం కొండల్‌రెడ్డి పోటీలో ఉన్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి నలుగురు బరిలో ఉన్నారు. అత్యధిక స్థానాలు గెలుచుకుని డెయిరీ ఛైర్మన్ పీఠం కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించేందుకు అన్ని రకాలు ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారాస తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు క్యాంపు రాజకీయాలకు తెరదీశాయి. 297 మందికి ఓటు..సంఘంలో 348 మంది సభ్యులుగా ఉండగా.. 297 మంది పాల సంఘాల సొసైటీ ఛైర్మన్లకు ఓటు హక్కు ఉంది. వీరంతా ఈ నెల 13న హయత్‌నగర్‌లోని మదర్‌డెయిరీ కార్యాలయంలో ఆరు డైరెక్టర్ స్థానాలకు తమ ఓటు వేయనున్నారు. డెయిరీలో మొత్తం 15 స్థానాలు ఉంటాయి. ప్రతి సంవత్సరం రొటేషన్ పద్ధతిలో మూడు స్థానాలు ఖాళీ అవుతుంటాయి. ఖాళీ అయిన వాటికి ఎన్నికలు నిర్వహిస్తుంటారు. గతేడాది ఖాళీ అయిన మూడు స్థానాలకు ఎన్నికల నిర్వహించకపోవడంతో మొత్తం ఈ ఏడాదితో కలుపుకొని ఆరింటికి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికైన ఒక్కో డైరెక్టర్ ఐదేళ్లు కొనసాగుతారు. ప్రస్తుత ఎన్నిక అనంతరం 14వ తేదీన ఛైర్మన్ ఎన్నిక జరగనుంది.



## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు



**గరిడేపల్లి–నవభూమి** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో మీరు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకుబ్ మాట్లాడుతూ. ఆనాడు కామ్రేడ్ మేదరమట్ల సీతారామయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో రహస్య జీవితం గడిపి స్వతంత్ర పోరాటంలో ఎన్నో త్యాగాలు చేశారు. సీతారామయ్య గారు ఈ ప్రాంత ప్రజలకు దున్నేవాడికే భూమి అనే నినాదంతో పేద ప్రజలకు వందల ఎకరాలు తన నాయకత్వాన పంచిపెట్టారు భూస్వాముల, జమీందారుల ఆగడాలకు పెద్ద ఎత్తున పోరాటం చేసి పేదల పక్షాన నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గరిడేపల్లి మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య సుశీల సుధాకర్ యానాల బిక్షమయ్య పుట్టల లక్ష్మయ్య దుర్గయ్య వీరయ్య అలవల ప్రసాద్ దుర్గయ్య ఈ సభలో పాల్గొని వెల్దండ గ్రామంలో అమరులైన అమరవీరులు మేదరమెట్ల చిన్న సీతారామయ్య, వంగాల పోతులవీరయ్య, యానాల గోపయ్య, ఈసారపు వీరయ్య, చింతమల నాగయ్య, మంగళగిరి వెంకయ్య , యానాల నరసయ్య, గడ్డం లక్ష్మీ నరసయ్య, కందుల అందిరప్ప, మేదరమెట్ల పెద్ద సీతారామయ్య, మేదరమెట్ల వీరభద్రయ్య, పోటు శేషయ్య, కేశ బోయిన ముత్తయ్య, ములకలపల్లి పుల్లయ్య, దుబ్బ సైదులు, పెద్ద వెంకులు, ఆదూరి సోములు, చనగాని పుల్లయ్య, కారంగుల ముక్కంటి, గండు యాలాద్రి , దూదిపాల గోపయ్య, వేనేపల్లి యాలాద్రి, కందుల బిక్షం, కందుల సుందరయ్య, అలవాల సత్యమయ్య, దేవరం పెద్ద మల్సూరు, దేవరం చిన్నమల్సూరు, దేవరం కోటయ్య, ఎలుగురి చిన్న బంగారయ్య అలవాల శేషయ్య, కామల్ల గాబ్రియల్, యాగయ్య మేకల బ్రహ్మయ్య, ఆదూరి ఎల్లయ్య, పుల్లెంల పాపులు, ఆదూరి సాయిలు, గడ్డం ఎలమంచమ్మ, యానాల నాగమ్మ, పోటు సీతమ్మ, దేవరం రోశమ్మ, చింత మల్ల ఇన్యాశమ్మ, మామిడి లచ్చమ్మ, జోహార్లు అర్పించారు.

## విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరుకుపల్లి నాగేశ్వరరావు దంపతులు

**పెన్‌పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 12 : (నవభూమి)** మండల పరిధిలోని దూపాడు గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వాడవాడలా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తండాలలో వినాయకుని ఘనంగా పూజలందుకుంటున్నాడు కార్యక్రమంలో భాగంగా ధూపహాడ్ గ్రామంలో అశోక్ నగర్ లో సీనియర్ జర్నలిస్టు చెరుకుపల్లి నాగేశ్వరరావు, ధర్మపత్ని ధనలక్ష్మి, మాత చెరుకుపల్లి సావిత్రమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎటువంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో పెన్పహాడ్ పోలీసు వారు ఎస్సై పరిక రవీందర్ ఆధ్వర్యంలో గట్టిందిగా ఏర్పాటు చేసినారు



## అలుపెరుగక..

# అమ్మ ఆశయ సాధనలో

**మోత్కూరు, –నవభూమి:** 'ఒరేయ్.. ఈ చిన్న, చిన్న మాయలు, గారడీలు ఈ పల్లెటూళ్లో చేయడం కాదు.. ప్రపంచం నిన్ను గుర్తించేలా చేయ్..నా కొడుకువనిపించుకో..' సరదాగా అన్న ఆ తల్లి మాటలతో ఆలోచనల్లో పడ్డాడు ఆ యువకుడు. పేదరికం అడ్డొచ్చినా.. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ చదువుకుంటూనే సాహస విన్యాసాలు సాధన చేయడం ఆరంభించాడు. ఎనలేని పట్టుదల, మడమతిప్పని సాధన.. వెరసి అమ్మ ఆకాంక్షను నెరవేరుస్తూ ఒకేసారి నాలుగు గిన్నీస్ రికార్డులను సొంతం చేసుకుని, ప్రపంచ గుర్తింపు పొందాడు అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువకుడు పనికెర క్రాంతి. అమ్మ ఆశయాన్ని నిజం చేసేందుకు పడిన కష్టం, చేసిన కృషిని 'న్యూస్‌టుడే'తో పంచుకున్నాడు.మాది నిరుపేద కుటుంబం..'అమ్మ పనికెర మల్లమ్మ, నాన్న సత్తెయ్య కూలీపని చేస్తుంటారు. అన్న సూర్య తాపీమేస్త్రి. నేను చిన్నవాణ్ణి. మ్యాజిక్ నేర్చుకుంటూ చిన్న, చిన్న గారడీలు ప్రదర్శించేవాణ్ణి. కొద్దిపాటి వ్యవసాయం ఉంది. వ్యవసాయ పనుల్లో అన్నింటిలో నాన్నకు తోడుగా ఉండేవాడిని. ఒకరోజు సరదాగా వీధిలో ఓ ఇంద్రజాల ప్రదర్శన చేస్తూ ఉంటే.. అమ్మచూసి ' ప్రపంచం గుర్తించేలా చేయ్. నా కొడుకువనిపించుకో' అన్న మాటలు నాలో పట్టుదలను పెంచాయి. ఏఏ విన్యాసాలు చేస్తే ప్రపంచ గుర్తింపు పొందవచ్చో మూడేళ్లు కృషి చేశా. పదేళ్లు సాధన చేశా. ఇప్పటికీ 300లకు పైగా జాతీయ, అంతర్జాతీయ టీవీ ఛానెళ్లలో ప్రదర్శనలిచ్చాను. అవి చూసిన గిన్నీస్ బుక్‌రికార్డు వారు నాకు ఆహ్వానం పంపారు. అందరూ దరఖాస్తు చేసుకుంటే అవకాశం కల్పిస్తారు. నన్ను మాత్రం వారే ఆహ్వానించారు. ఒకేసారి పది గిన్నీస్‌బుక్ రికార్డుల కోసం ప్రయత్నించా. నాలుగు గిన్నీస్ బుక్ రికార్డులను కైవసం చేసుకున్నా. మరో మూడింటి కోసం సాధన చేస్తున్నా. అతి త్వరలోనే మరికొన్ని రికార్డులను అందుకుంటానన్న నమ్మకం ఉంది..'..అని స్పష్టం చేశాడు.రికార్డులు సాధించింది ఈ విభాగాల్లోనే..60 సెకన్లలో 72 టేబుల్ ఫ్యాన్లతో నాలుకతో ఆపగా అందులో 57 ఫ్యాన్లు ఆగినట్లు నమోదయ్యాయి.గొంతులో రెండు ఫీట్ల పొడవైన 37 కత్తులు దింపుకుని 16 సెకన్లలో 1,944 కిలోల బరువు (కారు, దానిపై ఎనిమిది మంది)ని లాగారు.ముక్కు లోపలికి నాలుగు ఇంచుల పొడవాటి ఇనుప మేకులను సుత్తితో కొట్టి లోపలికి దించడం. 60 సెకన్లలో 22 మేకులను ముక్కులో దించుకుని రక్తపు చుక్క రాకుండా కొత్త రికార్డు నమోదు చేశాడు. 60 సెకన్లలో మరుగుతున్న నూనె నుంచి 17 చికెన్ ముక్కలను బయటకు తీశాడు.



## ఇంధనం ఖర్చాయె..

# ఫలితం లేదాయె

**భువనగిరి –నవభూమి:** భువనగిరి పురపాలక సంఘంలో వాహనాలకు వినియోగించే ఇంధనం పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.పారిశుద్ధ్య, నీటి సరఫరా విభాగంలోని వాహనాలకు పెట్రోల్, డీజిల్‌ను వినియోగిస్తున్నారు. ఫాగింగ్‌కు పెట్రోల్ పాటు డీజిల్‌ను వినియోగిస్తుంటారు. పారిశుద్ధ్య విభాగంలో 17 పెట్రోల్ ఆటోలు, ఒక డీజిల్ ఆటోలు, నాలుగు ట్రాక్టర్లు, ఒక జేసీబీ, డోజర్, ఫాగింగ్ యంత్రాలు ఉన్నాయి. నీటి సరఫరా విభాగంలో రెండు ట్యాంకర్లు ఉన్నాయి. ఆటోలకు మైలేజీ మీటర్లు ఉన్నప్పటికీ, ట్రాక్టర్లకు మీటర్లు లేకపోవడం గమనార్హం. మీటర్లు ఉన్నప్పటికి లాగ్‌బుక్‌ను పూర్తిస్థాయిలో నిర్వహించకుండానే అశాస్త్రీయంగానే ఇంధనం వినియోగిస్తున్నట్లు సమాచారం.ఇదీ పరిస్థితి ప్రస్తుతం పురపాలికలో ఆటోలు, ట్రాక్టర్లకు ట్రిప్పుల లెక్కన, ఒక్కో ప్రాంతంలో చెత్తను సేరించే ఆటోలకు మరో రకంగా ఇంధనం ఖర్చవుతున్నట్లు చూపిస్తుండటం గమనార్హం.ఒక్కో ట్రాక్టర్‌కు 20 నుంచి 30 లీటర్ల డీజిల్, ఒక్కో ఆటోకు 20 నుంచి 30 లీటర్ల పెట్రోలు, జేసీబీకి గంటకు ఐదున్నర లీటర్లు, డోజర్‌కు గంటకు నాలుగు లీటర్ల డీజిల్ వినియోగిస్తున్నారు.ఫాగింగ్ ఒకసారికి 15 లీటర్ల డీజిల్, నాలుగు లీటర్ల పెట్రోల్ వినియోగిస్తున్నారు. ఫాగింగ్ యంత్రం తిరగకపోయినా, వార్డుల్లో నిత్యం తిరిగే వాహనాలు సాంకేతిక సమస్యతో నిలిచిపోయినా ఇంధన వినియోగం నమోదవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ఆటోలపై పనిచేస్తున్న కార్మికులు సర్దుబాటు చేసి సొంత వాహనాల్లో పోయించుకుంటున్నట్లు సమాచారం. దీనికి తోడు ఉన్నతాధికారులు యాదాద్రి దర్శనానికి వచ్చిన సందర్భంలో స్థానిక అధికారులు వారి వాహనాల్లో నింపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డిని వివరణ కోరగా వాహనాల డీజిల్, పెట్రోల్ వినియోగంలో నిబంధనలు పాటిస్తున్నామని, పక్కదారిపడుతుందన్న విషయం ఆరోపణ మాత్రమేనని చెప్పారు. అన్ని ఆటోలకు జీపీఎస్ బిగించామని, రోజు వాహనం ఎన్ని కిలోమీటర్లు తిరిగిందనే విషయం తెలుస్తుందని, దీని ప్రకారమే లాగ్‌బుక్‌లో నమోదు చేస్తున్నామన్నారు.



## మిర్యాలగూడ డివిజన్‌లో రుణమాఫీ సర్వే 50 శాతం పూర్తి

### ఎడిఎ దేవ్ సింగ్ నాయక్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 12:–** మిర్యాలగూడ వ్యవసాయ శాఖ డివిజన్ లో ఋణ మాఫీ కానీ రైతులు వివరాల సర్వే 50 శాతం పూర్తి అయ్యిందని అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్ నాయక్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ మండలం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివిజన్ లో మాఫీ కానీ సుమారు 6,918 మంది రైతుల ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించడం జరుగుతున్నదని వాటిలో 3,661 ఇళ్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలం, పట్టణంలో ఋణ మాఫీ కానీ 2, 741మంది రైతులు కాగా 1,117, అడవిదేవులపల్లి మండలంలో 392 మందికి గాను 232 మంది, వేములపల్లి మండలంలో 1177 రైతులకు 897, దామరచర్ల మండలంలో 908 రైతులకు 397, మాడ్గులపల్లి మండలంలో 1,700 రైతులకు గాను 1,013 రైతుల సర్వే నిర్వహించి వారి కుటుంబ వివరాలు సేకరించి ఆప్ లోడ్ చేసినట్టు తెలిపారు.

## సమస్యలన్నీ పరిష్కారమవ్వాలి

### జిల్లా సాధన సమితి

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 12:–**మిర్యాలగూడ జిల్లా కోసం సంవత్సరాల తరబడి ఉద్యమించమని జిల్లా ఏర్పడకపోయిన జిల్లా అర్హత గల ఐఏఎస్ అధికారి నియామకం జిల్లా సాధన సమితి పోరాట ఫలితమేనని మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు ఎదుర్కొనే సమస్యలు ఇక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజు, డాక్టర్ మునీర్,మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్ నాయక్, కోల సైదులు,రతన్ సింగ్ నాయక్, తాళ్ల పల్లి రవి, మాదుగుల శ్రీనివాస్ కోరారు.జిల్లా సాధన సమితి ఆద్వర్యంలో గురువారం నూతన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలంపాటీను గురువారం కలిసి 100 నోట్ పుస్తకాలు, పెన్నులు అందించి శుభాకాంక్షలు తెలిపి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గ పరిదిలో ప్రజల ప్రధాన సమస్యలు వ్యయ ప్రయాసలు లేకుండా డివిజన్ కార్యాలయంలో పరిష్కారం చూపాలని సూచించారు. భూసమస్యలు,ట్రాఫిక్, గంజాయి సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు నిజమైన పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదించాలని కోరారు. కార్యక్రమంలో సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు, బంటు సైదులు, సయ్యద్ ఫారుఖ్, అంజయ్య, సైదనాయక్, నాగభూషణం పాల్గొన్నారు.





# అన్నదాన కార్యక్రమం









**భువనగిరి –నవభూమి:** గంజ్ భజరంగ్ వ్యాయామశాల గణపతి మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని డీఆర్డీఓ విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. రచమల్ల వినోద్, గోరింకల శివశంకర్, సరగడ కరుణ్,ముచ్చల సాయి కిరణ్, సరగడ అమర్, దినేష్, ప్రకాష్, చారి, శ్రీనివాస్ , సీతారాం రెడ్డి, దత్తు యాదవ్, రాహుల్, యూత్ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పక్కాగా చేయాలి సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 17 న నిర్వహించబోయే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లను ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించబడుతుందని, ఉదయం 10.00 గంటలకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని తెలిపారు. సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను నిర్వహించాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, అడిషనల్ డీ.సీ.పీ. లక్ష్మినారాయణ, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, ఏ.సీ.పీ. రవి కిరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.పోషణలోప నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలి చిన్నారులలో పోషణలోప నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జెండగే సూచించారు. గురువారం నాడు ఆయన గుండాల మండలం అనంతారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను, మందులను, రిజిష్టర్లు భౌతికంగా ఉన్న స్టాక్ వివరాలను, పేషెంట్ల ప్రిస్క్రిప్షన్స్ పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఉన్నచోట ప్రత్యేకంగా జ్వర సర్వే చేపట్టాలని, వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్రస్థాయిలో అవగాహన చర్యలు చేపట్టాలని ఆరోగ్య కేంద్రం డాక్టర్ యూనస్ కు సూచించారు. తరువాత అనంతారం జిల్లా పరిషత్ స్కూల్ సందర్శించి పదవ తరగతి ఫిజికల్ సబ్జెక్ట్ సంబంధించిన డిజిటల్ క్లాస్ లను చూశారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులను వారి సబ్జెక్టులపై అడిగి తెలుసుకున్నారు. ప్రక్కనే పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ అస్సెస్మెంట్ క్యాంప్ పరిశీలించారు. వయస్సుకు తగిన ఎత్తు, బరువు లేని పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని, పోషణ లోప నివారణపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, తరచూ మెడికల్ పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయురాలు పునర్వసు, అంగన్వాడీ టీచర్ స్వప్నకు సూచించారు.అనంతరం కొమ్మాయిపల్లి సబ్ సెంటర్ సందర్శించి వైద్య సేవల పట్ల డాక్టర్ హైమావతిని అడిగి తెలుసుకున్నారు.పోరాటయోధుడు ఏచూరి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి దేశ సమస్యల పరిష్కార దిశగా పోరాటాలకు సారథ్యం వహించిన సీతారామ ఏచూరి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటారని సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ సీనియర్ నేత సీతారాం ఏచూరి కి స్థానిక జగ్జీవన్ చౌరస్తాలో వామపక్ష పార్టీల నేతలు నివాళులర్పించారు. విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలు చేపట్టి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగారన్నారు. పోరాటయోధునిగా, జర్నలిస్టుగా.. ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు మాటూరి బాలరాజ్ దేశాల అశోక్ దాసరి పాండు నాయక్ కృష్ణ మల్లేష్ యాదవ్, వీరారెడ్డి బట్టు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ ప్రజలకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి

**భువనగిరి:–నవభూమి:** భాజపా పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు.భాజపా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ విదేశీ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖలను తప్పుబట్టారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షేమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనల్లో భువనగిరి మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాయ దశరథ , రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జనంపల్లీ శ్యామ్ సుందర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా , భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ , నీలం రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు రామకృష్ణా రెడ్డి ,యాట వెంకటేష్, ఎదుగని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణాచారి, వల్లంశెట్టి నగేష్ , చిట్టిప్రోలు శ్రీధర్, పల్లెపాటి వేణు,యువమోర్చ పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, మహమూద్ ,వాస నర్సింగ్,నామోజు రాజు,ముచ్యలా సాయి, తాడూరి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు .



# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అవుతుంది

## వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దేవ్ సింగ్ నాయక్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 12:–**ఋణమాఫీ అర్హులందరికీ అవుతుందని మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ బి. దేవ్ సింగ్ నాయక్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ మండలం రాయినిపాలెం, జాలుబాయితండాలో ఋణమాఫీ సర్వేను పర్యవేక్షించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు సర్వేకు సహకరించాలని అడిగిన వివరాలు సమర్పిస్తే వెంటనే ఋణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతమంది రైతులకు వెంటనే మాఫీ పత్రాలను ఆయన అందజేశారు. ఖరీఫ్ సీజన్ వరి, తదితర పంటలపై చీడ పీడలు ఆశిస్తే వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియజేసి వారు సిఫార్సు చేసిన క్రిమి సంహారక మందులు పిచికారీ చేయాలని కోరారు. వరిపంటపై యూరియా అధికంగా వాడటం వల్ల సల్ల తెగుళ్లు ఆశించే ప్రమాదముందని ఆయన తెలిపారు. యూరియా తక్కువగా వాడాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవాయాధికారి డీ. సైదానాయక్, ఏఈఓ ఆఫ్రీన్, రైతులు కె. బసవయ్య గౌడ్, పి. వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల యంసిపిఐయు విప్లవ జోహార్లు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 12:–**సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ సీతారాం ఏచూరి మృతి పట్ల యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఏచూరి కుటుంబ సభ్యులకు, సిపిఎం కేంద్ర, రాష్ట్ర కమిటీకి, సిపిఎం శ్రేణులకు సానుభూతి తెలిపారు. ఏచూరి మరణం దేశంలో నెలకొన్న రాజకీయ సంక్లిష్ట పరిస్థితుల్లో ఎంతో తీరని లోటని అన్నారు.చికిత్స పొందుతూ నేడు మరణించిన తీరు భారత కమ్యూనిస్ట్ ఉద్యమంలో రెండొవ తరానికి చెందిన సిద్ధాంత నిబద్ధత కలిగిన నాయకున్ని భారత కమ్యూనిస్ట్ ఉద్యమం కొల్పోవటం బాధాకరమన్నారు.ఏచూరి పార్లమెంటులో నిర్వహించిన పాత్ర కానీ దేశంలో క్లిష్ట రాజకీయ పరిస్థితులు నెలకొన్న సమయంలో కానీ బహుభాషా కోవిదుడిగా నిర్వహించిన పాత్ర యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక చుక్కానిలా ఉండేదని అన్నారు.ఏచూరి మరణం పట్ల యంసిపిఐ (యు) నల్లగొండ జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపారు.



# మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్ విఆర్‌కు అటాచ్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 12:–** మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.నరేష్ ను వేకెన్సీ రిజర్వ్ (విఆర్) కు అటాచ్ చేస్తూ గురువారం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై అనేక అవినీతి, అక్రమాల ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టిన పోలీస్ ఉన్నతాధికారులు ఆరోపణలు రుజువు కావడంతో ఎస్ఐ కె.నరేష్ ను విఆర్ కు అటాచ్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీచేశారు. కానిస్టేబుల్ బిటి నాయక్ ను చింతపల్లికి బదిలీ చేశారు. త్వరలో మిర్యాలగూడ రూరల్ స్టేషన్ కు కొత్త ఎస్ఐ రానున్నారు.


# చేనేతలకు రుణమాఫీ చేసినందుకు హర్షం

**చౌటుప్పల్:–నవభూమి:** చేనేతలకు రుణమాఫీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆప్కో మాజీ డైరెక్టర్ బాలయ్య చౌటుప్పల్ పురపాలిక చైర్మన్ వెన్ రెడ్డి రాజు కృతజ్ఞతలు తెలిపారు.చౌటుప్పల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ల చిత్రపటానికి చేనేత కార్మికులతో కలిసి గురువారం క్షీరాభిషేకం చేశారు. చేనేత కార్మికులకు మేలు చేకూర్చే త్రిఫ్ట్ పథకాన్ని, 40 శాతం నూలు రాయితీని కొనసాగించాలని, చేనేత సహకార సంఘాల రుణాలను కూడా మాఫీ చేయాలని, నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే చేనేత కార్మికులను ఆదుకుంటుందని, వారి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.

# నీరా కేంద్రాన్ని సందర్శించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్

**భువనగిరి –నవభూమి:** మండలంలోని నందనం గ్రామంలో నీరా కేంద్రాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు సందర్శించి కలుగీతా కార్మికులకు అవగాహన కల్పించారు. తాటి చెట్లు ఎక్కి టప్పుడు మోకలు ధరించే విధానం భద్రత గురించి తెలియజేశాడు.భువనగిరి,వలిగొండ మండలాల ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో నారగోని అశోక్ గౌడ్, దానయ్య గౌడ్, నారగోని వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# అధికారులకు ఆదేశం.. నిర్వాసితులకు సందేశం



**నల్గొండ ––నవభూమి:** 'యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం (వైటీపీఎస్) నిర్మాణానికి భూములిచ్చిన నిర్వాసితులను గౌరవించుకోవాలి. మహోన్నత ఆశయం కోసం వారి తరతరాల నుంచి వస్తున్న భూమిని త్యాగం చేశారు.. ప్రాజెక్టు పూర్తయ్యేలోగా అర్హులైన నిర్వాసితులందరికీ శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం ఇవ్వాల'ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జెన్‌కో అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటూ విష్ణుపురం రైల్వే స్టేషన్ నుంచి ప్లాంటుకు బొగ్గును తరలించేందుకు నిర్మిస్తున్న రైల్వే మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డితో కలిసి బుధవారం ఆయన వైటీపీఎస్‌లో రెండు గంటల పాటు పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో సాయంత్రం 3.45 గంటలకు ఇక్కడకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి ఒకటో, రెండో యూనిట్లను సందర్శించారు. అక్కడ పని చేస్తున్న అధికారులు, కార్మికులతో మాట్లాడారు. వేగంగా పనులు చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి అభినందించారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. గడువులోపు పనులు పూర్తి చేసేందుకు ప్లాంటు నిర్మాణంలో పెద్ద ఎత్తున కూలీలను పెంచాలని సూచించారు.

# ఇంధన పోటీలు..!




**నల్గొండ –నవభూమి:** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఇంధన వనరులపై ఆసక్తి పెంచేలా చేయడం, వాటి పరిరక్షణపై అవగాహన లక్ష్యంగా రెడ్కో సంస్థ చిత్ర లేఖన పోటీలకు శ్రీకారం చుట్టింది.కేంద్ర విద్యుత్తు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయివరకు పోటీలను నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యార్థుల నుంచి జూనియర్, సీనియర్ విభాగాలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులంతా ఇందులో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు.అక్టోబరు 20 లోగా దరఖాస్తులు..ఆసక్తి ఉన్న విద్యార్థులు అక్టోబరు 20వ తేదీ నాటికి దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. 'ఎ', 'బి', గ్రూపులుగా పోటీలుంటాయి. 'ఎ' గ్రూపులో 5, 6, 7 తరగతుల విద్యార్థులు, 'బి' గ్రూపులో 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉంటారు. ప్రతి విద్యార్థి తమ పెయింటింగ్స్ ఎ-4 పేపర్‌లోనే వేయాల్సి ఉంటుంది. అక్టోబరు చివరి వారంలో జిల్లా స్థాయి పోటీలు ఉంటాయి.టీఎస్ రెడ్కో ఆధ్వర్యంలో నవంబరు 14న రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయి. రెండు గంటల వ్యవధి ఉంటుంది. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో విజేతకు రూ.30 వేలు, మూడో బహుమతిగా రూ.20 వేలు అందిస్తారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి రూ.2 వేల నగదు, ప్రశంసాపత్రాలు అందజేస్తారు. డిసెంబరు 14న ఇంధన వనరుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తారు. మొదటి మూడు బహుమతుల కింద వరుసగా రూ.లక్ష, రూ.50 వేలు, రూ.30 వేలు అందజేస్తారు. ల్యాప్‌టాప్ ఇస్తారు. టాప్ టెన్ వరకు నిలిచిన వారి వరకు రూ.15 వేల నగదు, ప్రశంసాపత్రం, ట్యాబ్‌లను అందిస్తారు. పోటీలు ఇంధన శక్తిని పరిరక్షించడం, పర్యావరణాన్ని కాపాడటం.. శక్తి సంరక్షణే పర్యావరణ సంరక్షణపై నిర్వహిస్తారు.విద్యార్థులకు మంచి అవకాశం..చిత్రలేఖనంలో రాణించే విద్యార్థులకు ఇది మంచి అవకాశం. ఇంధనం శక్తి పర్యావరణానికి సంబంధించి పెయింటింగ్స్ వేసి జాతీయ స్థాయి వరకు వెళ్లొచ్చు. విజేతలకు మంచి బహుమతులున్నాయి. పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.చిత్రలేఖన పోటీల విషయమై ఇప్పటికే కలెక్టర్లు, డీఈవోలకు లేఖలు పంపాం.

# అంగన్వాడి పిల్లలకు చదవడం రాయడం నేర్పారు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 12:–** మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పోషణమాసం కార్యక్రమం సీడీపీఓ ఆర్.మమత ఆధ్వర్యంలో ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ అశోకునగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా గురువారం షెడ్యూల్ ప్రకారంగా ఉపాధ్యాయులు హావభావాలతో స్వర మార్పులతో కథ చెప్పడం. పిల్లలు సొంతంగా రాయడం, అక్షరాలను గుర్తించడం, పెన్సిల్ పట్టుకోవడం నిర్వహించారు. సూపర్వైజర్ ఎం.లీలాకుమారి 3-6 సంవత్సరాల పిల్లలకు కథల పుస్తకాలు ఇచ్చి చిత్రాల సహాయంతో, ఫ్లాష్ కార్డ్స్ తో బొమ్మలు చూపిస్తూ కథ చెప్పారు. అదే విధంగా గర్భిణీ, బాలింతలకు రక్తహీనత, పౌష్టికాహర ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను గురించి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు సూపర్వైజర్ లీలాకుమారి, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, గీత, జ్యోతి, షబానాబేగం, హెల్పర్ విజయలక్ష్మి, ఆశావర్కర్ రాణి, రాజేశ్వరి, లబ్దిదారులు, పాల్గొన్నారు.

